బాబు ష్యూరిటీ అంతా బూటకం

● మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: అధికారం కోసం చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ అంతా ఓ బూటకమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని దుర్గాపేట కాలనీ సమీపంలోని గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు పొదుపు మహిళల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ ఇచ్చిమాట తప్పారన్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీపై మాట మార్చారని గుర్తు చేశారు. చెప్పింది చేసే వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని, చెప్పింది చేయని వ్యక్తే చంద్రబాబు అన్నారు. చరిత్రలో కూడా మాట మీద నిలబడని నారా భవిష్యత్తుకు గ్యారంటా ? అని మంత్రి బుగ్గన ప్రశ్నించారు. పట్టణంలోని సంజీవనగర్, హనుమాన్ నగర్ కాలనీవాసుల సౌకార్యార్థం రెండు రైల్వే ఫుట్ వేర్ బ్రిడ్జిల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. సరైన రోడ్లు లేక పెళ్లి చేసుకోవాలంటే నిరాకరించే స్థాయి నుంచి డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామానికి చక్కని రహదారులు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మాజీ సైనిక ఉద్యోగుల అసోషియేషన్ భవన నిర్మాణానికి కందకం సమీపాన స్థలం కేటాయించడంతో మంత్రి బుగ్గనకు అసోషియేషన్ సభ్యులు హెన్రీబాబు, బుగ్గన విశ్వనాథ్‌రెడ్డి, శంకర్ రెడ్డి కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలీ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా హుసన్, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, కోట్ల మధుసూదన్, ఇబ్రహీమ్, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమలేశ్వర్‌రెడ్డి, ఖాజా, గూని నాగరాజు, నాగేశ్వర్‌రెడ్డి, బండి కాటి వెంకటేశ్వర్‌రెడ్డి, దస్తగిరి, నిరంజన్ , మల్లి, ఖాజా, పిట్టల జాకీర్, హరి, వెంకిరెడ్డి, యాకోబ్, భాస్కర్, శ్రీను, మురళీ, రమేష్, బాల శేఖర్, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం

● జడ్జి తంగమణి



మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రతి ఒక్కరూ వ్యక్తి గత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసు కమిటీ చైర్మన్ తంగమణి అన్నారు. స్థానిక కోర్టు భవనం ఆవరణలో శనివారం కర్నూలుకు చెందిన డాక్టర్ కేర్ హోమియోపతి ప్రతినిధులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జడ్జి ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ యాంత్రిక జీవనంతో డబ్బు సంపాదనలో పడి శరీరంపై జాగ్రత్తలు తీసుకోక పోవడంతో అనారోగ్యానికి గురువుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యం ఉంటేనే ఏదైనా సాధించగలమనే విషయాన్ని గుర్తించి మసలుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రతినిధులు వైద్య రంగంలో హోమియోపతికి ఉన్న ఆధరణ, వాటి పనితీరును వివరించారు. అనంతరం పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పల్ జూనియర్ సివిల్ జడ్జి హనీషా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జ్వాలాతోరణం

కొలిమిగుండ్ల: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కొలిమిగుండ్లలోని లలితా సుందరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం జ్వాలాతోరణం వెలిగించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ప్రత్యేక పల్లకీలో స్వామి గ్రామోత్సవం, ఉయ్యాల సేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దాతల సహకారంతో భక్తులు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.

గుండంలో కార్తీక వనభోజనాలు

కొలిమిగుండ్ల: కార్తీక మాసం సందర్భంగా కోర్నపల్లె సమీపంలోని గుండం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో రెండో శనివారాన్ని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. తెల్లవారు జామునే స్వామివారికి అభిషేకంతో పాటు ఆకుపూజ నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



అధికారులతో చర్చిస్తున్న డీఎస్పీ శ్రీనివాస రెడ్డి

అవుకు: మండల పరిధిలోని మెట్టుపల్లె గ్రామ సమీపంలో ట్విన్ టన్నెల్స్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిని ఈనెల 30న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను శనివారం డోన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఎస్సార్బీసీ, ఆర్ అండ్‌బీ అధికారులతో కలిసి హెలిప్యాడ్, పైలాన్ ఏర్పాటుపై చర్చించారు. అలాగే హెలిప్యాడ్ నుంచి టన్నెల్స్ వరకు రహదారిని పరిశీలించిన డీఎస్పీ పనులను ముమ్మరం చేయాలని, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని ప్రాజెక్ట్ ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, సీఐ తిమ్మారెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ప్రసాద్ బాబు, ఈఈ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డోన్ నియోజకవర్గంలో మంత్రి పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్/ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం నుండి డోన్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేషులు తెలిపారు. శనివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం ఉదయం బేతంచెర్ల నుండి నేరుగా ప్యాపిలి మండల కేంద్రానికి చేరుకుని అక్కడి నుండి గుడిపాడు వరకు నిర్మించిన రోడ్డును మంత్రి ప్రారంభిస్తారన్నారు. అనంతరం రోడ్డు వెంట పాదయాత్ర నిర్వహిస్తారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు. రాత్రి డోన్‌కు చేరుకొని సోమవారం ఉదయం మండలంలోని వెంకటాపురం రోడ్డును ప్రారంభిస్తారు. అనంతరం గుమ్మకొండ గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్‌లను ప్రారంభిస్తారు. సాయంత్రం 6 గంటలకు డోన్ పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రారంభించడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టాన్ని మంత్రి ప్రారంభిస్తారన్నారు. 28వ తేదీన బేతంచెర్ల మండలం రహిమాన్‌పురం నుండి నాగమల్లకుంట నిర్మించిన రోడ్డును మంత్రి ప్రారంభించి పాదయాత్ర చేస్తారని వివరించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకోవాలి



భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న పీఠాధిపతి

కొలిమిగుండ్ల: భగవంతుని చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని ఏర్పేడుకు చెందిన వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానంద గిరి స్వామి, హైదరాబాద్‌కు చెందిన బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వరశర్మ సూచించారు. బెలుం ప్రధాన రహదారిలోని శ్రీకృష్ణగీతా మందిరంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు దేవీత్రయ గీతా మహా జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. చివరి రోజు శనివారం హోమంతో పాటు రాధాకృష్ణుల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులనుద్దేశించి వారు మాట్లాడుతూ విద్యాదానం, అనాథలను ఆదరించడం, వేదాలను అందరికీ చేర్చడం వంటి కార్యక్రమాలు చేయడం వ్యాసాశ్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాచం వెంకట శివారెడ్డి, మద్దిలేటి, కృష్ణారెడ్డి,గంగుల చెన్నారెడ్డి,ఈశ్వరమ్మ,సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలతో గౌరవంగా మెలగాలి

● సీఐ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్‌కుమార్

డోన్ టౌన్ : స్త్రీలను ప్రతిఒక్కరూ గౌరవించాలని, అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం పురష్కరించుకొని ఆర్డీటీ ఆధ్వర్యంలో స్థానిక షాదిఖానాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మహిళలు, బాలికలు లింగ విభేదానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ సమానమనే నినాదాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని, బాలబాలికలను సమానంగా చూడాలన్నారు. అంతకుముందు విద్యార్థినీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి స్త్రీ శక్తిపై నినదించారు. కార్యక్రమంలో ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ రఫీ, ఏరియా టీం లీడర్ నాగభూషణం, సిబ్బంది ఇంద్రలత, నాగేంద్ర, సురేష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి



మాట్లాడుతున్న అధ్యాపకుడు రామన్న

బనగానపల్లె రూరల్ : భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థ శాస్త్ర అధ్యాపకులు రామన్న సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలతదేవి అధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, అవగాహన కార్యక్రమం నిర్వహించార. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామన్న మాట్లాడుతూ మనం స్వేచ్ఛగా సమానత్వంగా సంతోషంగా జీవిస్తున్నాం అంటే అది భారత రాజ్యాంగ కల్పించిన హక్కే అన్నారు. ఇతరుల హక్కులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించుకుండా చూడడమే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నవంబరు 26, 2015 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేడ్కర్ జయంతి భారత రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం హర్షించతగిందన్నారు. ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్దులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉమామహేశ్వర్ రెడ్డి, వెంకటనారాయణ, బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : మండలంలోని చిన్న మల్కాపురం సబ్ స్టేషన్ ఇండస్ట్రియల్, టౌన్ ఫీడర్ల కింద జాతీయ రహదారి పనుల జరుతున్న నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి తెలిపారు. మల్కాపురం, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంటు ఉండదన్నారు. అలాగే మల్యాల సబ్ స్టేషన్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పా టు చేస్తున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కరెంటు ఉండదని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని యాపదిన్నె ఫీడర్ కింద వ్యవసాయానికి త్రీ ఫేస్ కరెంటు తెల్లవారు జామున 3 నుంచి 10 గంటల వరకు, మల్యాల, కటారుకొండ ఫీడర్ల కింద మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 7గంటల వరకు, మరలా రాత్రి 10 నుంచి 12గంటల వరకు కరెంట్ సరఫరా చేస్తామని వివరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,
జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



మహిళ కుటుంబానికి వర్తించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చింతలాయిపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని రాఘవరాజుపల్లె, ఎస్.చెన్నంపల్లె, చింతలాయిపల్లె, మదనంతపురం గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌కు ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి ప్రజలకు వివరించారు. విద్యార్థులు బడికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు నిలపక పోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాఘవరాజుపల్లె గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కాటసాని వెంటనే బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలను సీఎం జగనన్న డీబీటీ రూపంలో నేరుగా ప్రజల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని గుర్తు చేశారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలకు డబ్బులు ఇచ్చిన వారికే పింఛన్లు ఇచ్చేవారన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏపథకం కావాలన్నా పార్టీలు, కులం, మతం ఇవేమీ అవసరం లేకుండా అర్హత ఉంటే వలంటీర్, గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా పథకాలు అందుతున్నాయన్నారు.

పల్లెల్లో అభివృద్ధి పరుగులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పల్లెల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఎస్ చెన్నంపల్లెలో రూ.35 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్, పైపులైన్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. రూ.34 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం చింతలాయిపల్లెలో రూ.40 లక్షలతో జల్‌జీవన్ మిషన్ కింద నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్, రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, మదనంతపురంలో రూ.25 లక్షలతో బస్టాప్ నుంచి ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు కళకళలాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కారపాకుల లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, ఎంపీడీఓ సాయికృష్ణ, తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, నాయకులు అంబటి వెంకట్రామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, నాగిరెడ్డి, అంబటి చంద్రమోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఓబులేసు, ప్రతాప్‌రెడ్డి, పుల్లయ్య, రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

సంజామల: మండల పరిధిలోని నొస్సం గ్రామానికి చెందిన ఓ వివాహిత జీవితంపై విరక్తి చెంది ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్‌ఐ ప్రతాప్ శనివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కల్లూరి రిజ్వాన్‌కు కడప జిల్లా పెద్దముడియం మండలం బలపనూరు గ్రామానికి చెందిన బీబీ ఫాతిమా(23)తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుళ్లు. మగ పిల్లలు లేరని, భర్తకు సరిగా తెలివి తేటలు లేవని జీవితంపై విరక్తి చెంది ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతిరాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

ప్యాపిలి: విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహనక కలిగి ఉండాలని ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ అన్నారు. మండల పరిధిలోని పీఆర్ పల్లి ఉన్నత పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారతదేశానిదే అన్నారు. నవంబర్ 26 వ తేదీని ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు.

నేడు జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు

డోన్ టౌన్ : వినియోగదారుల మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం పద్దెనిమిదేళ్ల లోపుబాల,బాలికలకు జిల్లాస్థాయి వ్యాసరచన,సోమవారం వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తాలూక వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కొండపేటలో వెలసిన శ్రీయల్లామంభేశ్వరి దేవాలయం ఆవరణలో సాయంత్రం 4గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలని, 5గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. అదేవిధంగా కార్తీక మాస భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. గెలుపోందిన విజేతలకు డిసెంబర్ 12న స్వామి వివేకానంద జయంతి రోజు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.3వేలు, 2వేలు, వెయ్యి రూపాయలు చొప్పున తెలుగు, ఇంగ్లిష్ విజేతలకు వేర్వేరుగా అందజేస్తామన్నారు.

ముగిసిన సామాజిక తనిఖీ

సంజామల: మండల కేంద్రం సంజామల స్త్రీ శక్తి భవనం ఆవరణలో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ సభలు శనివారం ముగిశాయి. ఈ నెల 14 నుంచి 24 వరుకు జరిగిన 17వ సామాజిక తనిఖీలో భాగంగా వివిధ గ్రామాలలో 663 పనులు గాను రూ.4.86 కోట్లు ఖర్చు వివరాలను తెలిపారు. వివిధ గ్రామాలలో పనుల మస్టర్‌లో కొట్టివేతలు, అవకతవకలకుగాను రూ.25 వేలు రికవరీ చేయించారు. కార్యక్రమంలో పాజెక్ట్ డైరెక్టర్ రామ చంద్రా రెడ్డి మాట్లాడుతూ కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో రాజీ పడ్డొని అన్నారు. అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ బాలజీ నాయక్, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ గంగాద్రి, ఎంపీడీఓ నాగకుమార్ పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సేవలో..

మహానంది: మహానందీశ్వరస్వామి సన్నిధిలో ఏపీ హైకోర్టు స్టేట్ ఇన్‌చార్జ్ మెంబర్ సెక్రటరీ బబిత, కుటుంబ సభ్యులు శనివారం రాత్రి పూజలు నిర్వహించారు. మహానందీశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన వారికి ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వారు శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజ లు నిర్వహించారు.

ఆకాశ మహాదీపోత్సవం ఏర్పాట్ల పరిశీలన



మహా దీపోత్సవం ఏర్పాట్లను పరిశీలిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

బనగానపల్లె : మండలంలోని యాగంటి క్షేత్రంలో ఆదివారం సాయంత్రం జరుగు ఆకాశ మహాదీపోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వమ్మ పరిశీలించారు. ఉదయం యాగంటి క్షేత్రానికి వచ్చిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులకు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోటబుచ్చిరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువైన శ్రీశివ పార్వతులకు అభిషేకం, అర్చన తదితర పూజలు చేశారు. ఈ సందర్భంగా క్షేత్రం పశ్చిమ దిశలో ఎర్రమల పర్వత శ్రేణులపై ఏర్పాటు చేసిన ఆకాశ దీపం వెలిగించే పనులు పరిశీలించారు. కార్యక్రమంలో ఉమామహేశ్వర నిత్యాన్న దాన సంస్థ ఉపాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, సభ్యులు రామారెడ్డి, యాగంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలలో ఎక్కువ పోషకాలు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు

బేతంచెర్ల: చిరు ధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వలన శరీరానికి ఎక్కువ పోషకాలు అందుతాయని నంద్యాల ఏరువాక కేంద్రం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, సరళమ్మ, జ్యోస్న కిరణ్మయి తెలిపారు. శనివారం మండల పరిధిలోని గూటుపల్లె గ్రామంలో ఏఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023లో భాగంగా చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన పూర్వీకులు చిరుధాన్యాలు ఎక్కువగా వాడడం మూలంగా ఏటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవించారన్నారు. ప్రస్తుతం రక్తహీనత, మధు మేహం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని, మంచి ధర లభిస్తుందని సూచించారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ నాయకుడిని పరామర్శించిన మంత్రి



బాబుల్ రెడ్డితో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ సీనియర్ మండల నాయకుడు బాబుల్ రెడ్డి కర్నూలు పట్టణంలోని మోడ్రన్ ఐ హాస్పిటల్‌లో కళ్లకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం ఆపత్రికి వెళ్లి బాబుల్ రెడ్డిని పరామర్శించారు.

ప్రజా పంపిణీలో అక్రమాలకు తావివ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

కోవెలకుంట్ల: ప్రజా పంపిణీలో అక్రమాలకు తావ్వికుండా పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ పుష్పకుమారి సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నెలా గోదాము నుంచి బియ్యం, చక్కెర, కందిపప్పు, గోధుమ పిండి తదితర నిత్యావసర సరుకులు రేషన్‌షాపులకు సరఫరా అవుతాయన్నారు. రేషన్ షాపులకు కేటాయించిన ఎండీయూ ఆపరేటర్లకు డీలర్లు రేషన్‌తో పాటు నిత్యావస సరుకులను అందజేస్తారన్నారు. ఆపరేటర్లు ఇంటింటికీ రేషన్‌ను పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్‌ఐ ఇమ్రాన్, డీలర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయించండి



మాట్లాడుతున్న ఏఎంఓ లలితకుమారి

డోన్ రూరల్ : నాడు– నేడు పథకం కింద చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని ఏఎంఓ లలిత కుమారి సూచించారు. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం ఐసీడీఎస్ పీడీ నిర్మల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్త నిర్మిస్తున్న భవనాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో మొత్తం 469 అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నామని, పనులు త్వరగా పూర్తి చేయని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

29న అయ్యప్పస్వామి దీపోత్సవం

బనగానపల్లె : స్థానిక కర్నూలు రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 29న దీపోత్సవం కార్యక్రమం ఉంటుందని కార్య నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం సాయంత్రం దీపోత్సవం ఉంటుందన్నారు. దీపోత్సవం అయ్యప్పస్వామి దేవస్థానం నుంచి ప్రారంభమై పెట్రోల్‌బంకు అస్థానం రోడ్డు, పాతబస్టాండ్, ఆంజనేయస్వామి దేవస్థానం మీదుగా అయ్యప్పస్వామి దేవస్థానం చేరుకుంటుందన్నారు. అయ్యప్పస్వామి భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందాలని నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా శోభాయాత్ర



అక్షింతలు తలపై పెట్టుకొని శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : అయోధ్య శ్రీరామచంద్రుల స్వామివారి ఆశీస్సులతో కూడిన పవిత్ర అక్షింతలు శనివారం సాయంత్రం బనగానపల్లె పట్టణానికి చేరాయి. దీంతో ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణం నుంచి అక్షింతలను విశ్వహిందూ పరిషత్, సమరసత పౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులు తలపై పెట్టుకొని శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. పెట్రోల్ బంకు, అస్థానం రోడ్డు, పాతబస్టాండ్, కొండపేట మీదుగా చింతమానుమఠం వరకు శోభాయాత్ర సాగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి ఓబులరెడ్డి, సమరసతా సేవా పౌండేషన్ జిల్లా కన్వీనర్ మాధవ రెడ్డి, న్యాయవాది జగన్నాథ్‌రెడ్డి, విహెచ్‌పీ నాయకులు రమణారెడ్డి, నాగిరెడ్డి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

30న మండల మీట్

అవుకు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల30వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న మండల మీట్‌కు ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు.